సాక్షి బాపట్ల

సోమవారం । 11 । డిసెంబర్ । 2023



6 నుంచి తిరుపతమ్మ మండల దీక్షలు

పెనుగంచిప్రోలు(జగ్గయ్యపేట): స్థానిక తిరుపతమ్మ మండల దీక్ష మాలాధారణ కార్యక్రమం వచ్చే ఏడాది జనవరి 6 నుంచి12 వరకు నిర్వహిస్తామని ఆలయ ఈవో కె. రమేష్‌నాయుడు తెలిపారు.



భక్తుల కోలాహలం

మోపిదేవి: వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం భక్తజనంతో కోలాహలంగా మారింది. ఆదివారం కావడంతో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం ఆదివారం 522.30 అడుగుల వద్ద ఉంది. సాగర్ జలాశయం నుంచి ఎస్‌ఎల్‌బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది.

న్యూస్‌రీల్

మల్లేశ్వరుని సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి



పెదకాకాని: భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లికార్జునరావు దంపతులు దర్శించుకున్నారు. న్యాయమూర్తి దంపతులకు ఏసీ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, అర్చకులు, వేదపండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన అనంతరం అభిషేకపూజల్లో పాల్గొన్నారు. న్యాయమూర్తి దంపతులను స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు. అర్చకులు, వేదపండితులు వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ సహాయ కమిషనర్ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లికార్జునరావు దంపతులకు స్వామివారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు.

అమరేశ్వరుని సన్నిధిలో..

అమరావతి: బాలచాముండికా సమేత అమరేశ్వరుడిని ఆదివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మల్లికార్జునరావు దంపతులు దర్శించుకున్నారు. తొలుత ఆలయ ఈఓ వేమూరి గోపినాథశర్మ, ఆలయ అర్చకులు న్యాయమూర్తి దంపతులకు ఘనస్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తి దంపతులు అమరేశ్వరస్వామికి అభిషేకం, బాలచాముండేశ్వరిదేవికి కుంకుమ పూజలు నిర్వహించారు. అర్చకులు మల్లికార్జునరావు దంపతులకు ఆశీర్వచనం అందించి స్వామి శేష వస్త్రంతోపాటు తీర్థప్రసాదాలు అందించారు.

నాగార్జున కొండపై అమెరికా బౌద్ధ పరిశోధకుల పరిశీలన



విజయపురిసౌత్: నాగార్జునకొండను అమెరికాలో స్థిరపడి బౌద్ధంపై పరిశోధనలు చేస్తున్న ప్రవాస భారతీయులు భాస్కర్, తలాటం నగేష్ బౌద్ధ కేంద్రాల సందర్శనలో భాగంగా ఆదివారం ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డితో కలిసి సందర్శించారు. వీరికి నాగార్జునకొండ మ్యూజియం క్యూరేటర్ కమల్‌హాసన్ స్వాగతం పలికారు. అనంతరం మ్యూజియంలోని బౌద్ధ శిల్పాలు, శాసనాలు, పురావస్తు వస్తువుల గురించి ఇక్ష్వాకుల కాలంలో శ్రీ పర్వత-విజయపురిగా పిలువబడిన నాగార్జునకొండ చారిత్రక విశేషాలను వివరించారు. ఆ తరువాత నాగార్జునకొండపై పునర్నిర్మించిన క్రీస్తు శకం 3వ శతాబ్దం నాటి సింహళవిహారం, మహా స్థూపం, అశ్వమేధ యాగశాల, చైత్యం, మధ్య యుగపు జైన దేవలయాలు, ఇనుప యుగపు సమాధి, రెడ్డి రాజులు నిర్మించిన కోట అవశేషాలను డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి వివరించారు. నాగార్జున కొండకు సంబంధించిన బౌద్ధ శిల్పాలు న్యూయార్క్‌లోని మెట్రోపాలిటన్ మ్యూజియంలో ప్రత్యేక ప్రదర్శనలో ఉన్నాయని వాటిని తాము చూసిన తరువాత నాగార్జునకొండను చూడాలనిపించి ఇక్కడకి వచ్చినట్లు మహాయాన బౌద్ధ పరిశోధకుడు భాస్కర్, జైన బౌద్ధ పరిశోధకుడు తలాటం నగేష్ తెలిపారు.

రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ విజేత బాపట్ల



మార్టూరు: రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ విజేతగా బాపట్ల జిల్లా జట్టు నిలిచింది. మార్టూరు వివేకానంద నెక్ట్స్‌జెన్ పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న 42వ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. అండర్-19 బాల బాలికల విభాగంలో నిర్వహించిన పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా 18 జిల్లాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. బాలుర విభాగంలో బాపట్ల, గుంటూరు, నెల్లూరు జిల్లాల జట్లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. బాలికల విభాగంలో గుంటూరు, శ్రీకాకుళం, అనకాపల్లి జట్లు విజేతలుగా నిలిచాయి. విజేతలకు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులు వివేకానంద పాఠశాల డైరెక్టర్ వేలూరు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి స్పెల్‌బీ, మాథ్స్‌బీ గ్రాండ్ సక్సెస్

- గుంటూరు నగరంలో ఉత్సాహంగా సెకండ్ లెవల్ పరీక్ష
- జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల నుంచి హాజరైన విద్యార్థులు
- ఆంగ్ల భాషలో నైపుణ్యాల పెంపుదలకు స్పెల్‌బీ
- గణితంలో పట్టు సాధించేందుకు మ్యాథ్స్‌బీ



సాక్షి స్పెల్‌బీ రాస్తున్న విద్యార్థులు



సాక్షి మ్యాథ్స్‌బీ రాస్తున్న చిన్నారులు

గుంటూరు ఎడ్యుకేషన్: విద్యార్థులను ఆంగ్లభాషలో ప్రావీణ్యులుగా, గణితంలో ప్రజ్ఞావంతులుగా తీర్చిదిద్దేందుకు 'సాక్షి' మీడియా గ్రూప్ ఆదివారం నిర్వహించిన స్పెల్‌బీ, మ్యాథ్స్‌బీ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. పాఠశాలస్థాయిలో నిర్వహించిన మొదటి దశ పరీక్షలో ప్రతిభ చూపడం ద్వారా సెకండ్ లెవల్‌కు ఎంపికైన విద్యార్థులకు జిల్లాస్థాయిలో స్పెల్‌బీ, మ్యాథ్స్‌బీ పరీక్షలను గుంటూరు అమరావతిరోడ్డు ఆంజనేయపేటలోని విజేత ఐఐటీ ఫౌండేషన్ స్కూల్లో నిర్వహించారు. స్పెల్‌బీకి 107, మ్యాథ్స్‌బీకి 158 మంది చొప్పున మొత్తం 265 మంది హాజరయ్యారు. సాక్షి స్పెల్‌బీ, మ్యాథ్స్ బీకి ప్రజెంటింగ్ స్పాన్సర్‌గా డ్యూక్స్ వ్యాఫీ, అసోసియేట్ స్పాన్సర్‌గా ట్రిప్స్ ఇంటర్నేషనల్ స్కూల్ వారు వ్యవహరిస్తున్నారు.

స్పెల్‌బీలో కఠినమైన ఆంగ్ల పదాలను విని, అక్షరాలతో పూరించి సులువుగా అర్థాలను వివరించేందుకు విద్యార్థులు పోటీపడ్డారు. అదే విధంగా గణితంలో క్లిష్టమైన లెక్కలను సులువుగా పరిష్కరించేందుకు ఉత్సాహం చూపారు. నిర్వాహకులు చక్కని ఏర్పాట్లు చేశారు. ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులను నాలుగు కేటగిరీలుగా విభజించి, ఆయా పాఠ్యాంశాల స్థాయిలో రూపొందించిన ప్రశ్నపత్రాలతో వేర్వేరుగా నిర్వహించిన స్పెల్‌బీ, మ్యాథ్స్‌బీ విద్యార్థుల్లో భావ వ్యక్తీకరణ, గణితశాస్త్రంలో నైపుణ్యాలను వెలికితీసేందుకు దోహద పడింది. కాగా స్పెల్‌బీ, మ్యాథ్స్‌బీకి గుంటూరులోని కెనడీ స్కూల్, విజ్ఞాన్ హైస్కూల్, డాక్టర్ కేకేఆర్ గౌతమ్ స్కూల్, విజేత స్కూల్, వీవా ది స్కూల్‌తో పాటు నరసరావుపేటలోని లిటిల్ జెమ్స్ స్కూల్, వినుకొండలోని శర్మ స్కూల్ నుంచి విద్యార్థులు హాజరయ్యారు.



మ్యాథ్స్‌బీ రాస్తున్న విద్యార్థులు

జిల్లాస్థాయికి రావడం ఆనందంగా ఉంది



'సాక్షి' స్పెల్‌బీ అంటే ఎంతో ఇష్టం. పాఠశాలస్థాయిలో జరిగిన పరీక్ష ద్వారా జిల్లాస్థాయికి ఎంపికయ్యాను. ఇంగ్లిష్ వర్డ్స్‌కు అర్థాలు రాసే విధానం ఎంతో బాగుంది. స్పెల్‌బీ పరీక్షపై ఇంట్రెస్ట్ పెరిగింది. ఇంగ్లిష్ గ్రామర్ ప్రాధాన్యం తెలిసింది. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో స్పెల్‌బీకి హాజరయ్యాను. జిల్లాస్థాయికి ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉంది. నైపుణ్యాలు పెంచుకునేందుకు ఇలాంటి పరీక్షలు ఉపయోగపడతాయి.

– కె.నమంత, 6వ తరగతి, లిటిల్‌జెమ్స్ స్కూల్

స్పెల్‌బీలో మా పాప జిల్లాస్థాయికి ఎంపికైంది



నరసరావుపేటలోని లిటిల్ జెమ్స్ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న మా పాప మనోజ్ఞకు 'సాక్షి' స్పెల్‌బీ అంటే ఎంతో ఇష్టం. పాఠశాలస్థాయిలో ప్రతిభ చూపి, జిల్లాస్థాయికి ఎంపిక కావడంతో నరసరావుపేట నుంచి పరీక్ష రాయించేందుకు గుంటూరు తీసుకు వచ్చాం. విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీసేందుకు 'సాక్షి' చేస్తున్న కృషి అభినందనీయం

– టి.సుబ్రహ్మణ్యశర్మ, శ్రావణి, పేరెంట్స్

మా అమ్మాయి స్పెల్‌బీ, మ్యాథ్స్‌బీలో విజేతగా నిలుస్తోంది



నెక్స్ట్‌జెన్ ఇంటర్నేషనల్ స్కూల్లో 6వ తరగతి చదువుతున్న మా అమ్మాయి అషీరా 'సాక్షి' స్పెల్‌బీ, మ్యాథ్స్‌బీకి ఒకటో తరగతి నుంచి హాజరవుతోంది. ఏటా స్పెల్‌బీ, మ్యాథ్స్‌బీలలో ప్రతిభ చూపి, రజత, కాంస్య పతకాలు సాధిస్తోంది. ఈ రెండు పరీక్షలు రాయడం తనకు ఎంతో ఇష్టంగా ఉంది. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి, పోటీతత్వంతో ప్రోత్సహిస్తున్న 'సాక్షి' యాజమాన్యానికి కృతజ్ఞతలు. నైపుణ్యాలు పెంచుకునేందుకు ఇది చక్కని వేదిక.

– పి.సుభాషిణి, పేరెంట్, గుంటూరు

మ్యాథ్స్‌బీపై ఆసక్తి



'సాక్షి' మ్యాథ్స్‌బీ అంటే ఎంతో ఆసక్తి. పాఠశాల స్థాయిలో ప్రతిభ చూపి జిల్లాస్థాయికి ఎంపిక వ్వడం ఉంతో ఉత్సాహంగా ఉంది. గణితంపై భయాన్ని దూరం చేసే విధంగా, మ్యాథ్స్‌బీ పరీక్ష మంచి ప్రాక్టీసులా ఉపయోగపడుతోంది. పాఠ్యాంశాల్లోని అంశాలనే మల్టిపుల్ ఛాయిస్ విధానంలో పరిష్కరించే విధంగా ప్రశ్నపత్రంలో ఇచ్చారు. ఇది ఎంతో ఉపయోగపడుతోంది. మా నైపుణ్యాలు పెరుగుతాయి. థాంక్యూ 'సాక్షి'

– జి.గ్రీష్మశ్రీ, 7వ తరగతి, శర్మ స్కూల్, వినుకొండ

'సాక్షి' కృషి అభినందనీయం



విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు స్పెల్‌బీ, గణితంలో ప్రజ్ఞాపాటవాలు పెంచేందుకు మ్యాథ్స్‌బీ నిర్వహిస్తున్న 'సాక్షి'కి అభినందనలు. మా పాఠశాలలోని వివిధ క్యాంపస్‌లకు చెందిన విద్యార్థులు ఏటా స్పెల్‌బీ, మ్యాథ్స్‌బీకి హాజరవుతున్నారు.

– జి.శ్రీనివాస్, డైరెక్టర్, విజేత ఐఐటీ ఫౌండేషన్ స్కూల్

విద్యార్థులకు ఎంతో ప్రయోజనం



'సాక్షి' నిర్వహిస్తున్న స్పెల్‌బీ, మ్యాథ్స్‌బీ విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయి. ఇంగ్లిష్‌లో వకాబులరీ, లాంగ్వేజ్ స్కిల్స్ పెంపొందుతాయి. గణితంలో లాజికల్ థింకింగ్‌తో పాటు పోటీతత్వం పెంపొందించడంలో మ్యాథ్స్‌బీ దోహదం చేస్తుంది. గతేడాది మా స్కూల్ విద్యార్థులు స్కూల్ చాంపియన్స్‌గా నిలిచారు.

– జి.సుహాసిని, ప్రిన్సిపాల్, విజేత ఐఐటీ ఫౌండేషన్ స్కూల్, గుంటూరు

స్పెల్‌బీ, మ్యాథ్స్‌బీలపై ఆసక్తి



'సాక్షి' స్పెల్‌బీ, మ్యాథ్స్‌బీపై అమితాసక్తి ఉంది. నేను ఒకటో తరగతి నుంచి ఏటా పాఠశాల, జిల్లాస్థాయిలో జరిగే రెండు కాంపిటీషన్లకు హాజరవుతున్నాను. స్పెల్‌బీ, మ్యాథ్స్‌బీ రెండు పరీక్షల్లోనూ ప్రతిభ చూపి బహుమతులు గెలుపొందుతున్నాను.

– జి.అషీరా, 6వ తరగతి, నెక్స్ట్‌జెన్ ఇంటర్నేషనల్ స్కూల్

మ్యాథ్స్‌బీ ఆసక్తికరంగా ఉంది




మ్యాథ్స్‌బీ నిర్వహించిన తీరు బాగుంది. గణిత ప్రశ్నపత్రంలో మల్టిపుల్ ఛాయిస్ విధానంలో ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాన్ని ఎంపిక చేసుకునే ప్రాసెస్ ఆసక్తికరంగా ఉంది. ముస్ముందు పోటీపరీక్షలకు హాజరవ్వడానికి ఉత్సాహమిచ్చింది.

– కె.దక్షదీప్ రెడ్డి, 7వ తరగతి, విజేత ఐఐటీ స్కూల్

పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించండి

గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీసు అధికారులతో మాట్లాడుతున్న ఐజీ పాలరాజు

పట్నంబజార్(గుంటూరు ఈస్ట్): పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించడంతోపాటు రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు అధికారులను ఆదేశించారు. గుంటూరు రేంజ్ కార్యాలయంలో ఆదివారం గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల అధికారులతో నేర సమీక్ష సమావేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఐజీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రౌడీ షీటర్ల కదలికలపై దృష్టి సారించాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని ఆదేశించారు. పోలీసుస్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. కేసు నమోదైన తరువాత కోర్టులో నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకున్నప్పుడే బాధితులకు సరైన న్యాయం చేసి నట్లు అవుతుందని చెప్పారు. ఏదైనా నేరం జరిగిన వెంటనే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని త్వరగా నిందితులను పట్టుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్ కేసులను జిల్లాల వారీగా విశ్లేషించి వాటి దర్యాప్తును పూర్తి చేయాలని, ఎస్సీ, ఎస్టీ కేసులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఐజీ ఆదేశించారు. మహిళలు, బాలికలు, చిన్నారుల అదృశ్యం కేసుల్లో ఫిర్యాదు అందిన వెంటనే ఎటువంటి అలసత్వం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో గుంటూరు రేంజ్ పరిధిలోని ఐదు జిల్లాల ఎస్పీలు, ఏఎస్పీలు, డీఎస్పీలు, టీఏలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

నేటి నుంచి మిషన్ ఇంద్రధనస్సు



గుంటూరు మెడికల్: గుంటూరు జిల్లా వ్యాప్తంగా సోమవారం నుంచి ఈనెల 16వ తేదీ వరకు మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు తెలిపారు. మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని గర్భిణులు, 0 నుంచి ఐదేళ్లలోపు పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా ఇస్తారన్నారు. జిల్లాలోని 630 మంది గర్భిణులు, 0 నుంచి ఏడాది పిల్లలు 959 మంది, 1 నుంచి 5 సంవత్సరాల పిల్లలు 652 మంది ఉన్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా సంచార జాతులు, రోజువారీ కార్మికులు, డ్రాప్ ఔట్లు, లెఫ్ట్ అవుట్లు అందరిపై ప్రత్యేక దృష్టి సారించి వారు వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా ప్రభుత్వం ఉచితంగా టీకాలు ఇస్తున్నట్లు వెల్లడించారు. గర్భిణులు, పిల్లల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించి ఉచితంగా అందించే టీకాలు వేయించుకుని వ్యాధుల బారిన పడకుండా ఉండాలని సూచించారు.

● నమో మల్లేశ్వరా



మల్లేశ్వరస్వామి



పెదకాకాని శివాలయంలో దర్శనానికి వేచి ఉన్న భక్తులు

భక్తులతో కళకళలాడిన పెదకాకాని శివాలయం

పెదకాకాని: భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవస్థానం ఆదివారం కార్తిక దీప కాంతుల్లో తళుకులీనింది. కార్తికమాసం చివరి ఆదివారం కావడంతో రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చారు. కార్తిక దీపాలు వెలిగించారు. ఆలయ సహాయ కమిషనర్ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, పాలకవర్గం సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. తెల్లవారు జామునే ఆలయ ప్రాంగణంలో ఉన్న యజ్ఞాల బావి నీటితో భక్తులు పవిత్రస్నానాలు ఆచరించారు. కార్తిక దీపాలు వెలిగించారు. పొంగలి నైవేద్యాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. భ్రమరాంబ మల్లేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. క్యూలైన్లలో దాతలు ఉచితంగా వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. స్వామికి ఒక్కరోజులో రూ.8,10,000 ఆదాయం లభించింది. భక్తులందరికీ ఉచిత అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

నేడు, రేపు సంగీత, నాటక పోటీలు

- డైట్ కళాశాల ప్రిన్సిపాల్ సుభాని వెల్లడి
- పోటీలకు సిద్ధమైన డైట్ కళాశాల



యడ్లపాడు: ప్రభుత్వ డైట్ కళాశాలలో జిల్లాస్థాయి 'కళా ఉత్సవ్ 2023- 24' పోటీలు సోమవారం ప్రారంభమవుతాయని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఎం.సుభాని తెలిపారు. జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనేందుకు ప్రతిభ గల విద్యార్థులను జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలకు చెందిన అన్ని రకాల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో 9 నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనడానికి అర్హులన్నారు. మొత్తం పది కళారూపాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గాత్రం, సంగీతం, నాట్యం (సంప్రదాయ, జానపద) విభాగాలు, బొమ్మలాట, నాటకం (ఏకపాత్రాభినయం) విభాగాల్లో పోటీలు కొనసాగుతాయని పేర్కొన్నారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొన వచ్చునని వివరించారు. ఒక విద్యాసంస్థ నుంచి ఒక్కొక్క కళా రూపంలో ఒక బాలుడు, ఒక బాలిక మాత్రమే విడివిడిగా పాల్గొనాలన్నారు. 2022లో జరిగిన కళా ఉత్సవ్ పోటీల్లో విజేతలైన వారు ఈ ఏడాది పోటీల్లో పాల్గొనడానికి అనర్హులని వెల్లడించారు. కళా రూపానికి సంబంధించి అవసరమైన సామాగ్రిని విద్యార్థులే తెచ్చుకోవాలని సూచించారు. డైట్ అధ్యాపకులు డాక్టర్ కే ప్రసాద్, కె అజయ్‌కుమార్ ఆయా కార్యక్రమాల్ని పర్యవేక్షిస్తారని వెల్లడించారు.

సంగీత సమ్మోహనం

విజయవాడ కల్చరల్: కేంద్ర సంగీత నాటక అకాడమీ, ఏపీ టూరిజం, కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల శాఖ, కేంద్ర ప్రభుత్వ టెక్స్‌టైల్ శాఖ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించనున్న కృష్ణవేణి సంగీత నీరాజనం ఆదివారం ప్రారంభమైంది. తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ముఖ్యఅతిథిగా హాజరవగా.. గోనుగుంట్ల బ్రదర్స్ నాద స్వరంతో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దెందుకూరి సదాశివ ఘనాపాటి, దెందుకూరి కాశీవిశ్వనాథ శర్మ వేద పఠనంతో వేద స్వస్తి నిర్వహించారు. తమిళనాడుకు చెందిన కె. ఉమా శంకర శివరామన్, తాళ వాయిద్య కచేరి నిర్వహించారు. తమిళనాడుకు చెందిన ఎస్. విజయశివ ముత్తుస్వామి దీక్షితార్ కీర్తనలను మధురంగా ఆలపించారు. తమిళనాడుకు చెందిన రాధాభాస్కర్ శాస్త్రీయ సంగీత విలువలను గురించి, త్యాగరాజ స్వామి తెలుగు కీర్తనలు స్వరూపం అంశంగా ప్రసంగించి త్యాగరాజ కృతులను ఆలపించారు. కేరళ విశ్వవిద్యాలయానికి చెందిన ఎస్.అశ్వతి, ఎ.సుజనా సుధీర్ త్యాగరాజ స్వామి దివ్యనామ సంకీర్తనలను గానం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముప్పవరపు సింహాచల శాస్త్రి, మహకవి పోతన హరికథాగానం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన గాయకులు గరిమెళ్ల బాల కృష్ణ ప్రసాద్, పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమయ్య కీర్తనలను గానం చేశారు. విశాఖపట్నానికి చెందిన పంతుల రమ కర్నాటక సంప్రదాయంలో పలు కీర్తనలను ఆలపించారు. తమిళనాడుకు చెందిన రామకృష్ణమూర్తి, విజయవాడకు చెందిన పేరి త్యాగరాజు వయోలిన్‌పై, ప్రమోద్ ఉమాపతి వేణువుపై, చిట్టాకార్తీక్ వీణపై పలు సంప్రదాయ కీర్తనలను ఆలపించారు. ఏపీ సృజనాత్మక సమితి సీఈవో ఆర్. మల్లికార్జునరావు చిత్రించిన నిర్మాలా సీతారామన్ చిత్ర పటాన్ని మంత్రి రోజా ఆవిష్కరించారు.

కార్తికం.. భక్తి పరవశం

- భక్తులతో కిక్కిరిసిన దుర్గమ్మ కొండ
- సర్వదర్శనానికి రెండు గంటలు
- కార్తిక మాసం చివరి ఆదివారం కావడంతో పోటెత్తిన భక్తులు



క్యూ లైన్లో వేచి ఉన్న భక్తులు



ఆలయం ముఖమండపంలో భక్తుల రద్దీ

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): కార్తిక మాసం ఆఖరి ఆదివారం నేపథ్యంలో ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ కనిపించింది. ఆది దంపతులకు నిర్వహించిన పలు ఆర్జిత సేవలతో పాటు మల్లేశ్వర స్వామి వారికి నిర్వహించిన పలు సేవల్లోనూ ఉభయదాతలు విశేషంగా పాల్గొన్నారు. తెల్లవారుజాము నుంచే ప్రారంభమైన భక్తుల రద్దీ ఆదివారం సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది. పవిత్ర కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు ఘాట్ రోడ్డు, మహా మండపం లిఫ్ట్, మెట్ల మార్గం ద్వారా కొండపైకి చేరుకున్నారు. నూతన వధూవరులు, అయ్యప్పలు, భవానీలు, శివ దీక్షధారణ చేసిన భక్తులు ఇంద్రకీలాద్రికి తరలివచ్చారు. భక్తుల రద్దీ నేపథ్యంలో సర్వ దర్శనానికి రెండున్నర గంటల సమయం పట్టింది. రూ.100, రూ.300, రూ.500 టికెట్ క్యూలైన్లలో భక్తుల తాకిడి కనిపించింది. మరో వైపున గంటగంటకు రద్దీ అధికం కావడంతో లిఫ్టులో భక్తులను మహా మండపం ఐదో అంతస్తు వరకే అనుమతించారు. మధ్యాహ్నం మహా నివేదన తర్వాత రద్దీ మరింత పెరిగింది. సాయంత్రం అమ్మవారి పంచహారతుల సేవలోనూ భక్తుల తాకిడి కనిపించింది.

సూర్యోపాసన సేవ

ఉదయం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సూర్యోపాసన సేవ జరిగింది. సూర్యభగవానుడి చిత్రపటానికి ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలను నిర్వహించగా, సూర్య నమస్కారాలు, సూర్యోపాసన సేవను ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం ఉభయదాతలకు ప్రత్యేక క్యూలైన్ ద్వారా అమ్మవారి దర్శనానికి అనుమతించారు.

సహస్రలింగార్చన, ఊంజల్ సేవ

మల్లేశ్వర స్వామికి విశేష పూజలు నిర్వహించారు. నటరాజ స్వామి వారి ఆలయం సమీపంలోని వేదికపై సహస్ర లింగార్చన నిర్వహించగా, పలువురు భక్తులు సేవలో పాల్గొన్నారు. సాయంత్రం ఊంజల్ సేవ, దీపార్చన సేవ జరిగింది.

క్లుప్తంగా

ఆధునిక దేవాలయం నాగార్జునసాగర్ ప్రాజెక్టు

ఓఅండ్ఎం ఈఈ వై శ్రీహరి



సాగర్ ప్రాజెక్టు శంకుస్థాపన పిల్లర్ వద్ద మాట్లాడుతున్న సాగర్ ప్రాజెక్టు ఈఈ శ్రీహరి

విజయపురిసౌత్: ఆధునిక దేవాలయం నాగార్జునసాగర్ ప్రాజెక్టు అని నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఓఅండ్ఎం ఈఈ వై శ్రీహరి అన్నారు. ఆదివారం నాగార్జునసాగర్ శంకుస్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయపురిసౌత్‌లోని సాగర్ ప్రాజెక్టు ముఖ ద్వారం శంకుస్థాపన పిల్లర్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్ర అన్నపూర్ణగా, బహుళార్థక సాధక ప్రాజెక్టుగా విరాజిల్లుతున్న నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో వేలాది మంది శ్రమ జీవుల శ్రమశక్తి, వందలాది మంది ప్రాణార్పణలను మరిచిపోకుండా ప్రతి ఏడాది కార్యక్రమాన్ని జరుపుకోవటం హర్షణీయమన్నారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 1955 డిసెంబర్ 10న ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారన్నారు. సాగర్ ప్రాజెక్టు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు తాగు, సాగునీటితో పాటు విద్యుత్‌ను అందిస్తున్న ఆధునిక దేవాలయంగా కొనియాడబడుతోందన్నారు. ముందు శంకుస్థాపన పిల్లర్ వద్ద నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి, కొబ్బరికాయ కొట్టి నివాళులర్పించారు. కార్యక్రమంలో సాగర్ ప్రాజెక్టు మానిటరింగ్ ఈఈ మురళీధర, డీఈఈ మురళీధర్, జేఈఈలు బాబుమియా, లక్ష్మీనారాయణ, ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పరామర్శ పేరుతో బాబు రాజకీయ యాత్ర

- రైతులపై చంద్రబాబుది కపట ప్రేమ
- వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి ధ్వజం



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్

పర్చూరు (చినగంజాం): మిచాంగ్ తుఫాన్ కారణంగా రైతులకు పరామర్శ పేరుతో టీడీపీ అధినేత చంద్రబాబు చేసిన పర్యటనపై మాజీ ఎమ్మెల్యే, పర్చూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆయన రాజకీయ లబ్ధి కోసమే యాత్ర చేశారని ఎద్దేవా చేశారు. ఆదివారం పర్చూరులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. చంద్రబాబుకి వ్యవసాయంపై చిత్తశుద్ధి లేదన్నారు. ఇలాంటి విపత్తులు వస్తే తాను ఏం చేసేవాడో చెప్పకుండా అకారణంగా ప్రభుత్వంపై బురద జల్లడం మంచిది కాదన్నారు. ఒకే ప్రాంతంలో 14 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైతే వరదలు రాకుండా ఎలా ఉంటాయని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న డ్రైనేజీ సామర్థ్యం 39 వేల క్యూసెక్కులు వర్షపు నీటి ప్రవాహం వచ్చిందని వివరించారు. ఇలాంటి సమయంలో ఎవరైనా ఏంచేయగలరని ప్రశ్నించారు. ఇది ప్రకృతి విపత్తు తప్ప మరేది కాదన్నారు. వరదలు వచ్చినప్పుడు చంద్రబాబు ఏమైనా ఆకాశంలో కట్టలేశాడా అని ఎద్దేవా చేశారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే అధిక పరిహారం చెల్లింపు..

చంద్రబాబు హయాంలో పంటల బీమా ఐదు సంవత్సరాలకు రూ.కోటి ఇస్తే జగన్ ప్రభుత్వం నాలుగేళ్లలోనే రూ.30 కోట్లు ఇచ్చిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వం రైతులకు మూడు సంవత్సరాల తర్వాత నష్టపరిహారం చెల్లిస్తే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రెండు నెలల్లోనే పరిహారం అందించే టట్లు చర్యలు తీసుకుంటుందన్నారు. శవాలపై పేలాలు ఏరుకున్నట్లు తుఫాన్ రైతులను పరామర్శించకుండా చంద్రబాబు రాజకీయ ప్రసంగాలు చేశారని ఎద్దేవా చేశారు. పర్చూరు నియోజకవర్గంలో ఉన్న 80 వేల ఎకరాల్లో 75 వేల ఎకరాలు చంద్రబాబు సామాజికవర్గానికి చెందినవారేనని అన్నారు. సదరు భూమిని చిన్న, సన్నకారు రైతులు తలా కొంచెం కౌలుకు సాగు చేసుకుంటున్నారన్నారు. వారు సాగుచేయక పోతే ఆ భూమంతా బీడుపడి పోయేదని తెలిపారు. ఇప్పుడు వచ్చిన వరదలకు సామాన్య రైతులు బలయ్యారు తప్ప భూస్వాములకు ఏమీ కాలేదన్నారు. సామాన్య రైతులపై జాలి చూపి కౌలు తగ్గించుకోండని మీరు భూస్వాములకు చెప్పగలరా అని ఆమంచి ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి మాకు నష్టం జరిగిందని చంద్రబాబుకి రైతులెవ్వరైనా ఫిర్యాదు చేశారా అని అన్నారు. గతంలో కాకుండా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నేరుగా కౌలు రైతుల అకౌంట్‌లోనే డబ్బులు జమ చేస్తోందన్నారు. ప్రభుత్వం రైతులకు 80 శాతం సబ్సిడీకి విత్తనాలు సరఫరా చేయబోతున్నట్లు తెలిపారు. నాయకులు షేక్ బాబుల్లా, ముప్పాళ్ల రాఘవయ్య, నూతలపాటి బలరాం, కోట శ్రీనివాసరావు, జువ్వా శివరాంప్రసాద్, గోరంట్ల శివకుమారి, తులసి నాగమణి, బిరుదు నాగేంద్రం, నాగేశ్వరరెడ్డి, కంచెనపల్లి రమేష్, ఆకుల హేమంత్, జంగా అనీల్, గాదె సురేష్, భాగ్యరావు, పాలేరు వీరయ్య, కూరాకుల ఇస్సాకు, కట్టే ప్రభుదాసు పాల్గొన్నారు.

అసభ్యంగా ప్రవర్తించిన వృద్ధుడిపై కేసు

అమరావతి: మండల పరిధిలోని ఓ గ్రామంలో నాలుగేళ్లబాలికతో వృద్ధుడు అసభ్యంగా ప్రవర్తించిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. సీఐ ఎ.వి బ్రహ్మం అందించిన సమాచారం మేరకు సుమారు అరవై ఏళ్ల వృద్ధుడు కె.బుల్లయ్య ఆదే గ్రామానికి చెందిన నాలుగేళ్ల బాలికపై అసభ్యంగా ప్రవర్తించటంపై అమరావతి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పీఆర్‌టీయూ గౌరవాధ్యక్షుడిగా వెంకటరెడ్డి

నరసరావుపేట ఈస్ట్: పల్నాడు జిల్లా ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయూ) గౌరవాధ్యక్షుడిగా కె.వెంకటరెడ్డి (పమిడిమర్రు), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షేక్.అబ్దుల్‌సత్తార్ (సంతగుడిపాడు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన యూనియన్ జిల్లా ద్వితీయ కార్యవర్గ సమావేశంలో ఈమేరకు ఎన్నుకున్నారు. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు కె.శ్యామ్ మోజెస్ అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని, అక్రమ సస్పెన్షన్‌లు రద్దు చేయాలని సమావేశంలో తీర్మానించారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వరరావు, రవీంద్ర బాబు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పిలుపు
- కోలాహలంగా రెడ్డి సంఘీయుల కార్తిక వనసమారాధన



సమారాధనలో పాల్గొన్న బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట రూరల్: కులాలకు, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో తిరిగి గెలిపించాలని రాష్ట్ర ప్రభుత్వ మార్కెటింగ్, సహకార సలహాదారుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి తెలిపారు. కోటప్పకొండ శ్రీ యోగివేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెడ్డి సంఘీయుల కార్తిక వనసమారాధన ఆదివారం రెడ్లసత్రంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వర రెడ్డి, వైఎస్సార్‌సీపీ బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, ఏపీ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథార్టీ చైర్మన్ ఈదా రాజశేఖర రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బత్తుల బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ కులాలకు అతీతంగా పాలించే అర్హత ఉన్నవారిని రెడ్డి అని పిలుస్తారని తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపి రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘీయుల వెంట ఇతర కులాల నడుస్తున్నాయని వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. పేదలకు, బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సీఎం జగన్ వైఎస్సార్ సీపీకి బలమైన పునాదులు వేశారని, దీనిని సద్వినియోగం చేసుకొని రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. గత నాలుగున్నర సంవత్సరాల్లో అద్భుతమైన కార్యక్రమాలను ముఖ్యమంత్రి జగన్ చేపట్టారని తెలిపారు. ప్రతి గ్రామంలో సీఎం జగన్ చేపట్టిన అభివృద్ధి పథకాలు మనకు కనిపిస్తాయన్నారు. 30 సంవత్సరాలు రాజకీయాలు చేయాలనే తలంపుతో సీఎం జగన్ పని చేసుకుపోతున్నారని దీనిని నాయకులు అర్థం చేసుకోవాలని కోరారు. పార్టీలో నాయకుల మధ్య విభేదాలను మరిచి ఒకే తాటిపైకి వచ్చి ఎన్నికల్లో విజయం సాధించే విధంగా పని చేయాలని పిలుపునిచ్చారు. వన సమారాధనకు దాదాపు 20 వేల మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, రెడ్లసత్రం అధ్యక్షుడు కామిరెడ్డి నర్సిరెడ్డి, కార్యదర్శి ఈశ్వరరెడ్డి, వన సమారాధన కమిటీ సభ్యులు సాని కొమ్ము సుబ్బారెడ్డి, గెల్లి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

విజయవంతంగా 'చలపతి' స్కాలర్‌షిప్ టెస్ట్

తాడికొండ: మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం ఐఐటీ, జేఈఈ/ నీట్ స్కాలర్‌షిప్ టెస్ట్‌ను నిర్వహించారు. 3000 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ప్రథమ విజేతకు రూ.1 లక్ష, ద్వితీయ విజేతకు రూ.75వేలు, తృతీయ విజేతకు రూ.50వేలు అందించారు. 4-10 ర్యాంక్‌ల విజేతలకు రూ.20 వేలు, 11-25 ర్యాంక్ సాధించిన విజేతలకు రూ.15 వేలు, 26-50 ర్యాంక్ విజేతలకు రూ.10 వేలు, 50-100 ర్యాంక్ సాధించిన విద్యార్థులకు రూ.5 వేలు చొప్పున ప్రైజ్ మనీని అందజేశారు. ఈ సందర్భంగా చలపతి విద్యా సంస్థల చైర్మన్ వై.వి. ఆంజనేయులు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వై. సుజిత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడమే ధ్యేయంగా ప్రణాళికతో ముందుకెళుతున్నట్లు చెప్పారు. స్కాలర్‌షిప్ టెస్ట్‌కు ఎక్కువ మంది జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు హాజరు కావడం మంచి పరిణామమని తెలిపారు. స్కాలర్‌షిప్ టెస్ట్‌కు హాజరైన విద్యార్థులతో పాటు వచ్చిన తల్లిదండ్రులకు కళాశాల తరఫున ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె. నాగ కిరణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాస్టర్ అథ్లెటిక్స్‌లో ఐలవరం పీడీ సత్తా

- జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్ పోటీలకు అర్హత సాధించిన శ్రీనివాసరెడ్డి
- బాపట్ల జిల్లా ఖ్యాతిని ఇనుమడింప చేసిన పీడీ
- పలువురి అభినందనలు



మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటిన ఐలవరం పీడీ శ్రీనివాసరెడ్డి (మధ్యలో)

ఐలవరం(భట్టిప్రోలు): ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు తిరుపతి వేంకటేశ్వర యూనివర్సిటీలో జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో భట్టిప్రోలు మండలం ఐలవరం జిల్లా పరిషత్ హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ తుమ్మా శ్రీనివాసరెడ్డి సత్తా చాటారు. 55 ప్లస్ విభాగంలో లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్‌లో గోల్డ్ మెడల్, హై జంప్‌లో రజత పతకం సాధించి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. ఉత్తమ ప్రదర్శన కనబరచిన శ్రీనివాసరెడ్డి రాష్ట్రస్థాయిలో బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 13 నుంచి 15వ తేదీవరకు మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్ పోటీలకు శ్రీనివాసరెడ్డి అర్హత సాధించారు. ఈ సందర్భంగా ఆయనను ఎంఈఓలు పులి లాజర్, నీలం దేవరాజులు, హైస్కూల్ హెచ్ఎం మాచర్ల మోహన్‌రావు, సహచర ఉపాధ్యాయులు అభినందించారు.

కులం పేరుతో దూషణ, దాడి

- నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు
- మూల్పూరులో పోలీస్ పికెట్



మూల్పూరు దళితవాడ సెంటరులో పోలీసు పికెట్ ఏర్పాటు చేసిన దృశ్యం

అమర్తలూరు(వేమూరు): మూల్పూరు గ్రామానికి చెందిన గంటా సాయి, ఎల్లో సురేష్, ఆవుల సుబ్బయ్య, ఆవుల శివ కృష్ణ ఇతరులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ సురేష్ తెలిపారు. పోలీసుల కథనం మేరకు.. ఈ నెల 8వ తేదీన మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు రైతుల పరామర్శకు అమర్తలూరు మండలంలో కూచిపూడి గ్రామానికి రానుండగా.. మూల్పూరు గ్రామానికి చెందిన గంటా సాయి కూచిపూడి లాకుల సెంటర్‌లో ద్విచక్ర వాహనం, ట్రాక్టర్‌తో హల్‌చల్ చేయసాగాడు. అదే గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీకే చెందిన జడ్పీటీసీ మాజీ సభ్యురాలు ఐమాల మార్తమ్మ కుమారుడు ప్రమోద్ కుమార్ సెంటర్‌లో ట్రాక్టర్‌తో ఈ విధంగా చేయడం తగదని, హల్‌చల్ చేయవద్దని సాయికి సూచించాడు. దీంతో గంటా సాయి కాలితో ప్రమోద్‌ను తన్నాడు. దీంతో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. చంద్రబాబు పర్యటన అనంతరం గంటా సాయి, మరో పది మందితో కలిసి వచ్చి, గొడవ పెట్టుకున్నాడు. కులం పేరుతో దూషిస్తూ ప్రమోద్‌ను ఇష్టానుసారంగా కొట్టారు. కాలువలో పడేసి చంపేందుకు యత్నించారు. దీంతో ముప్వ శ్రీను అనే వ్యక్తి అడ్డుకొని ప్రమోద్ కుమార్‌ను బైక్‌పై ఎక్కించుకొని వెళుతుండగా, బైక్‌కు అడ్డం వచ్చి మళ్లీ కొడుతుండగా, అదే గ్రామానికి చెందిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు అడ్డుకున్నారు. ఆళ్లమూడి బసవయ్య, బి.కిషోర్, పాముల బాబురావు, నూతక్కి రమేష్‌లు ఎందుకు కొడుతున్నారని ప్రశ్నించగా వారిపై కూడా దాడికి తెగించారు. శుక్రవారం రాత్రి 10 గంటకు మూల్పూరు గ్రామానికి చెందిన దళితులు సాయి తల్లిదండ్రుల ఇంటి వద్దకు వెళ్లి విషయం చెప్పారు. అయినప్పటికీ సాయి తల్లిదండ్రులు స్పందించ పోవడంతో రాత్రి 11 గంటల సమయంలో అమర్తలూరు పోలీసు స్టేషన్‌కు చేరుకుని గంటా సాయిపై ఫిర్యాదు చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. శనివారం రేపల్లె డీఎస్పీ, టి.మురళీ కృష్ణ, చుండూరు సీఐ మోహన రావు గ్రామంలోకి వచ్చి విచారించి ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామంలో శాంతి భద్రతల కోసం పోలీసు పికెట్ ఏర్పాటు చేశామని ఎస్ఐ సురేష్ తెలిపారు.

నేటి నుంచి గ్రానైట్ భద్రతా వారోత్సవాలు



విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న గ్రానైట్ క్వారీల యజమానులు, ఏజెంట్లు

చీమకుర్తి: గ్రానైట్ భద్రతా వారోత్సవాలను ఈ నెల 11 నుంచి 16 వరకు నిర్వహించనున్నట్లు భద్రతా వారోత్సవాల కమిటీ ఆదివారం వెల్లడించింది. రామతీర్థంలోని వీటీసీ కేంద్రంలో వారోత్సవాల కమిటీ సభ్యులు చలువాది బదరీనారాయణ, రవి చంద్రన్, పవన్‌కుమార్, సుభాస్కర్‌రెడ్డి, వెంకట లోకేష్, చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వారోత్సవాలలో నిర్వహించే భద్రతా ప్రమాణాల గురించి వివరించారు. ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని అన్ని గ్రానైట్ క్వారీలలో 21వ భద్రతా వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మైన్స్ అండ్ సేఫ్టీ డిప్యూటీ డైరెక్టర్ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. రామతీర్థంలోని యాపిల్ గ్రానైట్ క్వారీ యాజమాన్యం ఆతిథ్యంలో వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. గ్రానైట్ క్వారీల్లో కార్మికులు ఉపయోగించే భారీ వాహనాలైన క్రేన్‌లు, డంపర్‌లు, ఇతర వాహనాలను వినియోగించటంలో కార్మికుల వృత్తి నైపుణ్యాలతో పాటు కార్మికుల రక్షణ, భద్రతా విధానాలు, క్వారీ యాజమాన్యం కల్పిస్తున్న రక్షణ ఏర్పాట్లపై భద్రతా కమిటీ పర్యవేక్షణ చేస్తారన్నారు. వారోత్సవాల్లో ప్రమాణాలను పాటించిన క్వారీలకు పాయింట్లు కేటాయించి నైపుణ్యతను కల్పించిన క్వారీలు, కార్మికులకు బహుమతులను అందజేస్తామని తెలిపారు. 24వ తేదీ వారోత్సవాల ముగింపు రోజున బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

నరసరావుపేట ఈస్ట్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని విక్టరీ డిగ్రీ కళాశాల డైరెక్టర్ మైనీడి శ్రీనివాసరావు తెలిపారు. కళాశాల క్రీడా మైదానంలో ఆదివారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పురుషుల ఖోఖో పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడా స్ఫూర్తి అలవడిన విద్యార్థులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు అవసరమైన ఆత్మస్థైర్యాన్ని కలిగి ఉంటారని తెలిపారు. శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు. కాగా వర్సిటీ పరిధిలోని కళాశాలల నుంచి ఎనిమిది జట్లు పోటీలో పాల్గొన్నాయి. నాకౌట్ కం లీగ్ పద్ధతిలో నిర్వహిస్తున్న పోటీలో నరసరావుపేటకు చెందిన విక్టరీ, కృష్ణవేణి, వాగ్దేవి డిగ్రీ కళాశాలలతో పాటు ఇంకొల్లుకు చెందిన ఎస్‌డీసీ ఆర్ఎం డిగ్రీ కళాశాల లీగ్ దశకు చేరుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి వి.సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ పి.వేణుగోపాల్, భవనా కళాశాల ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కృష్ణంరాజు పాల్గొన్నారు.



18కిలోల కార్తిక వత్తికి జ్యోతి ప్రజ్వలన చేస్తున్న బాపట్ల సాయిమందిరం పూజారి సాయిస్వామి



త్రయోదశి పర్వదినంగా నందికి నవహారతులు ఇచ్చిన వేదపండితులు



నాగాభరణం, భారీ పూల మాలలతో స్వామికి విశేష అలంకారం చేసిన సాయిస్వామి బృందం

కృష్ణా తీరాన కార్తిక జ్వాల

- రామలింగేశ్వరునికి భారీ వత్తితో నీరాజనం
- మూడున్నర అడుగుల ఎత్తు, 18 కిలోల వత్తితో స్వామికి దీప నివేదన
- బాపట్ల షిర్డి సాయిబాబ మందిరం పూజారి సాయిస్వామి సమర్పణ



రామలింగేశ్వరునికి అభిముఖంగా సామూహిక హారతులు ఇస్తున్న మహిళలు

నాగాయలంక: ద్వితీయ వార్షిక కార్తిక మాసోత్సవాల చివరి రోజులు, త్రయోదశి, మాసశివరాత్రి పర్వదినాలు పురస్కరించుకుని కృష్ణానది తీరం శ్రీరామ పాదక్షేత్రం ఘాట్ వద్ద గంగ పార్వతీ సమేత రామలింగేశ్వరునికి ఆదివారం రాత్రి 18 కిలోల అఖండ వత్తితో జ్యోతి దీప ప్రజ్వలన వైభవంగా జరిగింది. ఇందుకోసం 60 కిలోల నూనెను వినియోగించినట్లు నిర్వాహకులు చెప్పారు. బాపట్లలోని షిర్డి సాయిబాబా మందిరం పూజారి సాయిస్వామి ఇక్కడి శ్రీరామపాద క్షేత్రం సాగరసంగమ ప్రాంత విశిష్టత, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఆకర్షితుడై రామలింగేశ్వరునికి ప్రత్యేకమైన భారీ వత్తి, నూనె మొత్తం తీసుకొచ్చి సమర్పించారు. సాయిస్వామి తన 30 మంది బృందంతో తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని ఆయన స్వయంగా జరిపారు. ఈ సందర్భంగా ఆయన కృష్ణవేణి ప్రాశస్త్యాన్ని భక్తులకు వివరించారు. కృష్ణానదికి జ్యోతిర్లింగాల ముగ్గుల వద్ద కోటి వత్తుల దిమ్మెలతో ప్రత్యేకంగా హారతి సమర్పించారు.

సామూహిక హారతి సమర్పణ...

నిత్య నవహారతులును వేద పండితులు బ్రహ్మశ్రీ సాయికిరణ్‌శర్మ, సుబ్రహ్మణ్యం, షణ్ముఖ చంద్రశేఖరన్ భక్తిశ్రద్ధలతో ప్రదర్శించారు. అభిముఖంగా మహిళలు కార్తీక ప్రమిదల ప్లేట్‌లతో సామూహిక హారతి ఇచ్చారు. కృష్ణాతీరంలో ఈ విధమైన భారీ వత్తులతో కార్తిక జ్యోతుల కార్యక్రమం జరగడం ఇదే తొలిసారి కావడం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. ఉవ్వెత్తున లేచిన కార్తిక జ్వాలలతో స్వామికి అద్భుత నివేదన చేశారు. వందలాది మంది మహిళలు, భక్తులు ఈ వేడుకను తిలకించారు. నదీతీరం భక్తుల శివ నామస్మరణతో మార్మోగింది. శ్రీరామపాద క్షేత్రం కమిటీ చైర్మన్ ఆలూరి శ్రీనివాసరావు నేతృత్వంలో సాయిస్వామిని కమిటీ తరఫున సన్మానించారు. రామలింగేశ్వరునికి మరో 18 కిలోల వత్తిని శివస్వామి బృందం సమర్పించారు. ఉప్పల లీలాకృష్ణప్రసాద్, తలశిల రఘుశేఖర్, బోయపాటి రాము పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము
వైకుంఠపురము-తెనాలి, గుంటూరు జిల్లా

సీల్డు కొటేషన్ నోటీసు, తేది : 10.12.2023

దేవస్థానము నందు ది.23.12.2023 శనివారము నాడు ముక్కోటి ఏకాదశి సందర్భముగా 1) ఫ్లవరు డెకరేషన్, 2) ఎలక్ట్రికల్ డెకరేషన్, 3) పెండ్యాల్సు, 4) క్యూ లైన్లు ఏర్పాటు, 5) వాల్ పోస్టర్లు తయారీ మరియు అంటించుట, 6) ఫ్లెక్సీ ప్రింటింగు కొరకు సీల్డు కొటేషన్సు కోరుచున్నాము. కొటేషన్ షెడ్యూలు కొరకు మరియు ఇతర వివరములకు దేవస్థాన కార్యాలయము నందు ఉ॥ 10.00ల నుండి సా॥ 05.00ల వరకు సంప్రదించవచ్చును.

నం/- కార్యనిర్వహణాధికారి

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ ONE SITTING : 10th, 12th, B.A, B.Com, B.Sc, M.Com, MBA, BBA, B.Tech., BCA, Veternery/Fisheries/ Dairy Science. (Eligible for Govt Jobs) Cont: ✆ : 73383 76874

■ Last Chance December Exams B.A, B.Com, B.Sc, B.Sc(Computer), BBA, BCA, B.Tech(All) M.Tech, B.Sc(MLT), BPT, MPT చదువు మధ్యలో ఆపిన వారు కూడా. 7386406839

REAL ESTATE

■ మంగళగిరి, తాడేపల్లి, కొలనుకొండ, నంబూరు, కాజ, అత్మకూరు & రాజధాని ఏరియాలలో ప్లాట్లు, పొలాలు అమ్మాలన్న / కొనాలన్న సంప్రదించండి. ఫోన్ : 80085 90708

FLAT FOR SALE

■ Guntur SVN Colony 4th Line (Post Office Road) N/F Premium 3 BHK Newly Constructed Apartment for sale. 2650 Sft. Per Floor 1 Apartment. Full furnished. Ph : 79693 18133

HOUSE FOR SALE

■ గుంటూరు, భరత్‌పేట, 1/1 లైన్‌లో 52 గజాల ఇండివిడ్యువల్ హౌస్ అమ్మకానికి కలదు. సంప్రదించగలరు. ✆ 83090 03211

LEASE

■ 1.25ఎకరాల భూమి లీజుకు ఇవ్వబడును. ముండ్లమూరు నుండి పసుపుగల్లు మెయిన్ రోడ్డు పక్కన. బోర్ వాటర్, ఫెన్సింగ్, సౌకర్యం కలదు. Ph: 6304062526

PLOT FOR SALE

■ గుంటూరు ఆటోనగర్ NH-16 రోడ్డు అనుకొని 3 ఎకరాలు రెసిడెన్షియల్ లేదా కమర్షియల్‌గా అమ్మకానికి కలదు. సంప్ర॥ 9841733579

SERVICES

BUSINESS OFFER

■ ప్రముఖ సంస్థలో పెట్టుబడి పెట్టండి ఆర్థిక స్వేచ్ఛ కొరకు మీ ప్రయాణాన్ని ప్రారంభించండి. లాభదాయకమైన సౌకర్యాలు అన్ని పొందండి. మీ ఆర్థిక భవిష్యత్తు సురక్షితం. 9381901737

CATERING

■ బ్రాహ్మణ ఇంటి భోజనం / క్యారేజ్ డెలివరీ సప్లై - ఫ్యామిలీస్ అండ్ స్టూడెంట్స్ (కొరినబో మడిగా కూడా) 2 రోజులు ఉచితం ✆ 7731852512

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ (100% జెన్యూన్) సంప్ర ✆ 945 945 3338

WANTED

■ గుంటూరు జిల్లా బోయపాలెంలో పనిచేయుటకు జెంట్స్ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అ: 10th (or) ఇంటర్, 12 గం॥ డ్యూటీ- 12500/- వ: 20 సం॥ -45 సం॥ వారికి ప్రాధాన్యత. 9502087873

■ క్యాంపస్ ఇన్‌ఛార్జ్‌లు, హాస్టల్ ఇన్‌ఛార్జ్‌లు, వార్డెన్స్‌గా పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. జీతం: 10000/- నుండి 18000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనం, వసతి కల్పించబడును) విద్యార్హతలు : Inter Above, వయస్సు: 23+, పనిచేయు స్థలం : మాస్టర్ మైండ్స్, గుంటూరు. సంప్రదించండి. ఫోన్ నెంబర్: 89784 80383

■ ప్రముఖ కాలేజి హాస్టల్‌లో గర్ల్స్‌కు లేడీస్ ఇంచార్జ్ కావలెను. హాస్టల్‌లో ఉండవలెను. ఆసక్తి ఉన్న వారు సంప్రదించండి. వైష్ణవి జూనియర్ కాలేజ్, స్టేషన్‌రోడ్, తెనాలి. 9290769284

■ Wanted General Duty Nursing staff Salary 6000 - 8000 for 6hours shift, 10th pass, Training will be given Cell : 8897028588, 7989005097

■ ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు ఆసక్తి కలిగిన యువతీ యువకులు, రిటైర్డ్ ఉద్యోగులు కావలెను. జీతం:30వేలు, ఇంటర్వ్యూ:10/12/2023 సింధూరిహోటల్ 4/1, బ్రాడీపేట. 9676123463

■ Wanted Office Admin Female-1, Q: B.Tech (or) MBA, Software Developer, Female-1, Q: Python Full Stack, React JS, Angular, Sql Fresh/ Exp Shere your Resume of Support@lingsaa.com, Lingsaa Technologies pvt. Ltd. Guntur.

■ గుంటూరు బస్టాండ్ దగ్గర, కొత్తపేట మరియు ఇన్నర్‌రింగ్ రోడ్డు ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం 10000- 13000 + భోజనవసతి. Ph: 9014799522, 8985250265

■ MNC, IT, Ltd కంపెనీల్లో డేటా ఎంట్రీ టెలికాలర్స్, సూపర్వైజర్స్, అకౌంటెంట్స్, ఆఫీస్ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిస్ట్, ఆఫీస్ బాయ్స్, హెల్పర్స్, Qul: 10th-PG, జీ: 12-25వేలు. 7893976590

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజ్ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్‌టైమ్/ ఫుల్ టైమ్ వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర: 9177736828

■ గుంటూరు అడ్వకేట్ ఆఫీస్ నందు పని చేయుటకు అనుభవం కలిగిన కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. ఇంటర్వ్యూ 11am-6pm. 9494414734, 9848983822

■ Wanted Nursing Staff, Salary 7000/- to 10,000/- Vocational Nursing, ANM, GNM with registration only Should apply: Contact: 8897028588 / 7989005097

■ Wanted Supervisor for commercial Building in Bapatla if you are organized and savvy. Cont: 7893891422

■ తెనాలిలోని శాంసంగ్ కేర్ నందు పని చేయుటకు కంప్యూటర్ నాలెడ్జి గల మొబైల్ టెక్నీషియన్స్ కావలెను. అ.ఇంటర్, డిప్లొమా, ఏదీ డిగ్రీ. ఫ్రెషర్స్‌కు అవకాశం కలదు: 9886311454

■ పొన్నూరు టౌన్ లోని ఇంట్లో పని చేయుటకు ఆడ పనిమనిషి కావలెను. వివరాలకు సంప్ర॥ 9949284105

■ ఆఫీస్ మేనేజ్‌మెంట్ సెక్షన్‌లో పని చేయుటకు స్టాఫ్ కావలెను. వయస్సు : 30 Years Below అర్హత:10th ఆపైన (Freshers Also Can Apply). సంప్రదించండి: 90103 16513.

■ మా ఇంట్లో పనిచేయుటకు వంట మనిషి, ఇంటి మనిషి, నర్స్ 25 సం॥ లోపు Female కావలెను. జీతం : 20 K - 25 K, వసతి + భోజనం ఫ్రీ, వైజాగ్. ఫోన్ : 93901 15505

■ శుభమస్తు షాపింగ్‌మాల్ నందు పని చేయుటకు Male క్యాషియర్స్ మరియు హెల్పర్స్ కావలెను. వివరములకు సంప్రదించండి: 75693 00704.

■ వివిధ మార్కెటింగ్ యాక్టివిటీస్ చేయుటకు డోర్ టు డోర్ క్యాంపెన్ చేయుటకు యువతులు 10 మంది కావలెను. ఆసక్తి కలవారు సంప్ర: ✆ 75694 78729

■ మీ మొబైల్ ద్వారా మా కంపెనీ అడ్వర్టైజ్‌మెంట్ పంపుతూ వారం వారం అధిక ఆదాయం పొందండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520.

■ ప్రముఖ హోమ్‌కేర్ సర్వీసెస్ హైదరాబాద్ లో వృద్ధులకు,పేషెంట్లకు సేవచేయుటకు, బేబీకేర్, ఇంటి/వంటపనికి స్త్రీ/పు కా॥ జీ: 16,000-25000/-రూం+భో॥ఫ్రీ. ఫోన్: 9390343765

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4 లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ నెంబర్లలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167649
7075167541
7075167663

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.